# మజ్జిక పంపిణీ



కనగల్, మేజర్‌న్యూస్ : న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వర్యంలో శనివారం కనగల్ క్రాస్‌రోడ్డులోని బస్టాండ్ ఆవరణంలో ప్రయాణీకులు, చోదకులకు మజ్జికను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వార అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. వేసవి కాలం కావడంలో తీవ్రమైన ఎండ వేడిమికి ఇబ్బందులు పడుతున్న వారికి ఇది ఎంతో ఉపయోగం అని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త బండమీది అంజయ్య, బిక్షాల మహేష్, దాసోజు కృష్ణమాచారి, లలిత, సరిత, మణేమ్మ తదితరులు పాల్గోన్నారు.

# సాదరన ఎన్నికల్లో వృద్దులు ఓటేసారు



కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని చినమాదారం, మంచినీళ్ళబావి, శేరి లింగోటం, తిమన్నగూడేం, బాబసాయిగూడేం, చర్లగౌరారం, తౌరగల్లు గ్రామాల్లోని వృద్దులు శనివారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేడు కనగల్, పర్వత గిరి, బొమ్మెపల్లి, అమ్మగూడేం గ్రామాల్లో ఆదివారం ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో పోలింగ్ అధికారి డి, శంకర్, బిఎల్‌వో అలుగుబెల్లి అరుణ తదితరులు పాల్గోన్నారు.

# భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఇటీవల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. చిమిర్యాల గ్రామానికి చెందిన భాధిత కుటుంబం లావణ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు భాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి భరోసా ఇచ్చారు. జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, ఎంపీపీ మల్లెల రాణి, నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, రేవూరి వెంకటాచారి, కొండా పూర్ణ, పులి సులోచనరావు, కొత్త గురవయ్య, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, వీరప్రసాద్, బాలకృష్ణ, పాలకి సురేష్, శనగల సత్యనారాయణ, ఊదర సైదులు, ప్రసాద్, వీరు నాయక్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన స్పర్ధ 2కె24 ఫెస్ట్ వేడుకలు

## చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గత 2 రోజులుగా నిర్వహిస్తున్న స్పర్ధ 2కె24 ఫెస్ట్ వేడుకలు శనివారం ముగిసినట్లు ప్రిన్సిపాల్ గాంధీ పేర్కొన్నారు. ఫెస్ట్ ముగింపు వేడుకల్లో భాగంగా విద్యార్థుల ఫ్యాషన్ షో, పాటలు, నృత్యాలు అలరించాయి. చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందించారు. అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ఏఓ కృష్ణారావు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ ఎజాజ్, నరేష్ రెడ్డి, హెచ్‌ఓడీలు రమేష్, స్రవంతి, జనార్ధన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రానికి

# ఉచిత కోచింగ్ మెటీరియల్ పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) వారికి కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు కుర్రి నాగరాజు టీఎస్ ఆర్‌జెసి పాలిసెట్ ఉచిత కోచింగ్ మెటీరియల్ పంపిణీ చేసినట్లు ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య పేర్కొన్నారు. ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్‌రావు, గంధం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## తహసిల్దార్ ఆంజనేయులు

మునగాల,మేజర్‌న్యూస్:వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని మునగాల తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రజలు ఎండ తీవ్రత తక్కువ ఉన్న సమయం లో పనులు ముగించుకొని ఇళ్ళకు చేరుకోవా లన్నారు .ఈ సమావేశం లో ఎంపిడిఓ దీన్ దయాల్,ఎస్‌ఐ అంజి రెడ్డితదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సహకార సంఘాలు

## పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. క్రాప్ లోన్ తీసుకున్న తొగర్రాయి గ్రామానికి చెందిన వట్టికూటి శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. జనతా ఇన్సూరెన్స్ కింద మంజూరైె రూ. లక్ష చెక్కును మృతుడి భార్య ఉపేంద్రకు అందజేశారు. వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ ప్రభాకర్‌రావు, జాబిశెట్టి చంద్రమౌళి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోశాలకు గ్రాసం అందజేత



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గుంటి రఘునాధస్వామి ఆలయ గోశాలకు బూదాటి నారాయణరెడ్డి, కృష్ణకుమారి, మనోజ్‌రెడ్డి, కరిష్మా సహకారంతో రూ.5 వేల విలువైన 50 గడ్డి మోపులు అందజేశారు. యాగారెడ్డి, ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు, వెంకన్న, శ్రీనివాసరావు, మధు, రాఘువాచార్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో

# పేద వైద్యునికి ఆర్థిక సహాయం అందజేత



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఆర్‌ఎమ్‌పీ వైద్యుడు సైదా ప్రమాదం లో గాయ పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంధర్భంగా పేద వైద్యుడైన సైదా తెలంగాణ ఆర్‌ఎమ్‌పీ,పిఎంపీ సంఘాల ఆద్వర్యంలో 10 వేల రూ.లార్దిక సహాయం అందజేసినట్లు సంఘం అధ్యక్షులు వెలది వెంకటప్పాచారి తెలిపారు. ఈ సంధర్బంగా వెంకటప్పా చారి మాట్లాడుతూ సంఘంలో సభ్యులకు ఎటువంటి ఆపద వచ్చినా సంఘ పక్షాన ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాచేపల్లి మురళి,కోశాధికారి యార్లగడబిక్షం, ఉపాధ్యక్షులు చంద్ర మౌళి,సహాయ కార్యదర్శులు నాయిని అంజయ్య, సైదిరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఖాజా మోహినోద్దీన్,జిల్లా నాయకులు సరికొండ నాగరాజు, లింగయ్య, అశోక్, మహేష్, బుర్రిశ్రీను, బంగారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హోం ఓటింగ్‌ను పరిశీలించిన చండూర్ ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : వృద్ధులు కోసం ఏర్పాటు చేసిన హెూం ఓటింగ్‌ను చండూర్ ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం పరిశీలించారు. శనివారం మండలంలోని మునుగోడు నియోజక వర్గం భువనగిరి పార్లమెంటు పరిధిలోని 134 పోలింగ్ స్టేషన్ కచాలపురం గ్రామంలో వృద్దులకు ఏర్పాటు చేసిన హెూం ఓటింగ్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. వృద్దులకు ఏర్పాటు చేసిన హోం ఓటింగ్ సదుపాయాన్ని అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. పిఓ మానయ్య, ఆర్.ఐ నాగరాజు బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.

# భూ కబ్జాదారులతో తస్మాత్ జాగ్రత్త

## - ఆదమరిచారా... భూములు మాయం...?



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలంలో కొంతమంది భూబకాసురులు ఖాళీ జాగా కనబడితే దాన్ని ఎలాగయినా కబ్జా చేసేసి దాన్ని వెంటనే వేరే వారికీ అమ్మేసి చేయి దులుపుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసేసి సైలెంట్‌గా వేరే వారికీ కట్టబెట్టడమే వారి పని. ఇలా ఎన్నో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి.. ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేట్ కిరికిరి భూములే వారి లక్ష్యం. అలాంటివయితే వారి పని ఇంకా సులువవుతుందనేది వారి నమ్మకం. వారు చేసే పనికిమాలిన పనులకి ప్రజాప్రతినిధుల పేర్లు వాడుకోవడం దురదృష్టకరం.. పలానా పలానా అని కొంతమంది ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకుంటూ అక్రమాలకు తెర దీస్తున్నారు. వారికున్న అంగబలాన్ని అర్దబలాన్ని వాడుకుని బరితెగిస్తున్నారు. తాము కష్టపడి కొనుక్కున్న భూమిని కొన్ని వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ఎవరెవరో కబ్జా చేస్తుంటే నిస్సహాయులుగా మిగిలిపోతున్నారు. ఎక్కడో మూలన ఉన్న భూములు కబ్జాకు గురవుతున్నాయంటే శరామామూలు అనుకోవచ్చు. కానీ ప్రధాన రహదారుల వెంట ఉన్న భూములను కూడా కబ్జాకు ప్రయత్నిస్తున్నారంటే వారి బరితెగింపు ఏ స్థాయిలోకి వెళ్తుందో ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది.. ఇలాంటి భూకబ్జాలపై మండల అధికారులను వివ రణ కోరగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ల్యాండ్ లకు సంబంధించి భూముల ఓన ర్‌లు వారి పరిధిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే తెలిసిన వారు ఎమ్మార్వో ఆఫీస్‌లో, ఆర్డివో ఆఫీస్‌లో కంప్లైంట్ ఇవ్వాలని ఖచ్చితంగా అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదని తెలిపారు.

# వరి కొయ్యలకు నిప్పు పెడితే చర్యలు

మునగాల,మేజర్‌న్యూస్:రైతులు పొలాల్లో వ్యర్దాల తొలగింపుకు మంటలు పెడితే చర్యలు తప్పవని ఎఓ బి అనీల్ కుమార్ అన్నారు. మండలం లోని కొక్కిరేణి లో క్షేత్ర స్థాయి లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వరికొయ్యలకు నిప్పుపెట్టడంతో హరిత హరంలొ చెట్లు కాలి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లొ రైతులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల కోసం

# చిన్నారి ఆరుషికి మందుల సత్యం ఆర్థిక సహాయం





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన ఐతగోని రవి-మమత దంపతుల ఏకైక కుమార్తె ఆరుషి (18) నెలల చిన్నారి ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో మెడ పై భాగంలో కంతి గడ్డ ఆపరేషన్ కావడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం శనివారం హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి ఆరుషిని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వెదిరె మేఘా రెడ్డి శనివారం హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి ఆరుషిని పరామర్శించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తల్లి దండ్రులను ఓదార్చారు.

# యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని శనివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు. సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల,వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. వేసవి సెలవులు కావటంతో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రికి తరలివచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయ పరిసరాలలో సందడి నెలకొంది.ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో.భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శనివారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 38,67,683. యాదాద్రి శ్రీ లక్ష్మి స్వామి వారిని దర్శించుకున్న దేవసేన ఐఏఎస్ కమిషనర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వీరికి ఆలయ ఈవో ఏ.భాస్కరరావు లడ్డు ప్రసాదం అందజేశారు.



## సాయి సిద్ధార్థ పాఠశాల పదవ తరగతిలో

# 10 జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో పదవ తరగతిలో 10 జిపిఏ పాయింట్లు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే బాలునాయక్ అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ పరిసర ప్రాంతంలో కొండమల్లేపల్లిలోని సాయి సిద్ధార్థ పాఠశాల సాధిస్తున్న విజయాల గురించి పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. 10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులు ఆర్.వినయ్ కుమార్ వి.భరత్ కుమార్, 9.8 సాధించిన టి.నందిని, వి.నందిని, కే.ఆనంద్, 9.7 సుమ్య, పి.అజయ్, జీ.శివాని, కె.గోపీరాజ్, బి.వరుణ్, విద్యార్థులను అభినందించి ముందు ముందు మంచి విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ పసునూరి యుగంధర్ రెడ్డి, ఎంపిటిసి రాణిరాజు, పాఠశాల యాజమాన్యం సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏ,రాజశేఖర్ రావు, వి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి మహేందర్ రెడ్డికి సన్మానం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని సన్మానించిన నల్లగొండ జిల్లా సహకార బ్యాంక్ ఉద్యోగులు మరియు ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కి చేసిన అభివృద్ధి, రైతాంగానికి అందించిన సేవలను గాను జాతీయ స్థాయిలో ఉత్తమ డీసీసీబీ అవార్డు అందుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి గారిని శనివారం రోజు నల్లగొండలోని ముఖ్య కార్యాలయంలో బ్యాంకు ఉన్నతాధికారులు సిబ్బంది, ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ వారు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాశం సంపత్ రెడ్డి, రంగాచారి, జూలూరి శ్రీనివాస్, కరుణ, సీఈవో శంకరరావు, వసంతరావు, ఉన్నతాధికారులు, బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లు, ఎంప్లాయిస్, యూనియన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.